# వెప్పగారి కాపల్సి



అవసరాల రామకృష్ణారావు

భూమి తగాదాల విషయంలో కొన్ని ముఖ్యమైన పరిశీలనలు మా క్లయింటు తరఫున చెయ్యవలసివచ్చి నేనా పల్లెటూరు వెళ్ళడం జరిగింది. ఫీజు వసూలు చేసుకునేటప్పుడు మహదానందంగా ఉంటుందిగాని ఎండవేళ యీ ఎగుడుదిగుడు పొలాలమ్మట తిరుగుతే మాత్రం ప్రాణి మహా అలసిపోతుంది. ఎలాగో మొక్కుబడి తీర్చుకున్ని తిరుగు మొహం పట్టేసరికి మధ్యాహ్నం రెండున్నర దాటింది. కిళ్లీకొట్టు పక్కని కారు ఆపించి జ్యూసు తాగుతున్నప్పుడు ఆనందరావు అనే అతను ఆ ఊళ్లో బీడీవోగా ఉన్నట్టు తెలిసింది. నాతో బియ్యే చదువుకున్న ఎన్. ఆనందరావే అయి ఉండాలి. వాడు యీ ప్రాంతాల్లోకే ప్రమోషన్ అయి వచ్చినట్టు విన్నాను. భోగట్టా చేసిన మీదట వాడే నని తెలిసింది. వెళ్ళే దార్లోనే వాడిల్లు అని తెలిశాక నా మనసు ఉరకలు వేసింది. నేను వెళ్లేసరికి అదృష్టవశాత్తూ యింట్లోనే ఉన్నాడు.

'ఓరి వెధవా, యిక్కడా నువ్వు ఆఫీ రిస్తున్నది?' అని నేనూ.

'ఉన్నట్టుండి ఎక్కణ్ణుంచి కొట్టుకొచ్చేవురా రాస్కెల్?' అని వాడూ మర్యాదగా పలకరించుకున్నాం.

నాలుగు గదుల్లో ముచ్చటైన క్వార్టర్సు.

వీడూ, పెళ్ళాం, కొడుకూ, ముసలి తల్లీ, యిదీ సంసారం.

వాతకబుర్లూ, యోగక్షేమాలూ, కాఫీ టిఫన్లూ అయేసరికి నాలుగయింది. లేచి నిలుచున్నాను. డ్రైవర్ని కేకేస్తూ.

'కదిలేవా, కాళ్లు విరగ్గొడతాను.'

'నేనెలాగా కదిలేస్థితిలో లేను. కారే నన్ను తీసుకెళ్తుంది.'

'అనాగేం? టైర్లు కోసేస్తాను. ఇంజను విరిచేస్తాను. డ్రైవర్ని నరికేస్తాను' నేను నవ్వి అన్నాను.

'రాత్రికి కారు క్లయంట్‌కి రిటర్న్ చెయ్యాలిరా, బాగుండదు.'

'అయితే యింకేం, చిన్న చీటీరాసి డ్రైవరు చేతికిచ్చి పంపెయ్యి' వాడు బలవంతం చేసినకొద్దీ ఎందుకోగాని ఉన్నపాటున లేచిపోవాలని పంతం ఎక్కువయింది నాకు. 'రేపు విచారణకి రావలసిన కేసు తాలూకు ముఖ్యమైన ఫైల్సుకొన్ని రాత్రికి స్టడీచెయ్యాలి' అని చెప్పి అతి కష్టం మీద తప్పించుకున్నాను. 'పదిమైళ్ల దూరంలో ఉన్నామని తెలిసిందిగదా, యీసారి తీరుబడిగావచ్చి ఓవారం ఉంటాను' అని వాగ్దానంచేసి వదిలించుకున్నాను.

'ఒరే నీకు తెలిసిన ఈ. ఎన్. టీ స్పెషలిస్ట్ ఎవడేనా ఉన్నాడూ టౌనులో?' అన్నాడు హఠాత్తుగా.

'ఎక్కడో ఎందుకూ మా వీధి చివర్నే ఉన్నాడు...ఫారెన్ రిటెర్న్డు. చాలా మంచివాడు నాకు బాగాతెలుసు. ఏం ఎందుకూ?'

'మా ఆవిడ రాధలేదూ, దానికి యీ మధ్య ఒకటే తలనొప్పి పట్టుకుందిరా. వచ్చిందంటే ఒకపట్టాన తగ్గదు. ఇక ఆ బాధ చూళ్ళేం...గిలగిల కొట్టుకుపోతుంది. ఇక్కడెవరూ సరిగ్గా చూసేవాళ్లు లేరు...ఎన్నో రకాల మందులిప్పించాంగాని ఏం తగ్గలేదు'

అలాగా పాపం...అయితే అశ్రద్ధచేస్తావెందుకూ...మా కారు తిరుగు ప్రయాణంలో మేమిద్దరమేగా...మీ ఆవిణ్ణి తీసుకుని వెంటనే బయల్దేరు. మా యింట్లో రెండ్రోజులపాటు ఉన్నట్టూ ఉంటుంది. అన్ని పరీక్షలూ చేయించవచ్చుకూడా... రిక్వెస్టుచేస్తే తిరిగి వచ్చెయ్యడానికికూడా మా క్లయంటు కారు యివ్వకపోడు... అంతగా మొహమాటం అయితే మనం పెట్రోలు పోయించుకోవచ్చు'

'మాకూ ఒకజీపు సప్లయి లేకపోలేదు గాని యీ మధ్య అది రిపెయిరులో ఉంది. లేకపోతే యీ దిక్కుమాలిన బస్సుల్లో మనం తిరగ్గలవా? అందులో యీ ప్రాంతాల్లో బస్ సర్వీస్ మరీ ఘోరంరా... ఎంత ఆరోగ్యవంతులయినా బస్సు ఎక్కిన వాళ్లు అంతో యింతో జబ్బుపడందే దిగి కొంపలకి చేరుకోలేరు. అసలు మా రాధకి తలనొప్పి ప్రారంభోత్సవం జరిగింది బస్సులోనేగా!'

నేను నవ్వి వాచీ చూసుకుంటూ అన్నాను

'అయితే ఇంకా ఆలస్యం చేస్తావెందుకు, బయల్దేరండి.'

'నేను రావడానికి కుదర్దురా' అన్నాడు వాడు అదోలా మొహంపెట్టి. ఆ రాత్రికే ఆ ఊరికి ఎవరో మినిస్టరు వస్తున్నట్టు ఫోన్ వచ్చిందిట. అసలు అలా కాకపోయినా వాడికి ఊరు వదిలి వెళ్లడం అంత సుళువుకాదట.

'పోనీ నువ్వు రాధని తీసుకెళ్లకూడదట్రా, ప్లీజ్.'

'ఎంతమాత్రం అభ్యంతరంలేదు...మీ ఆవిణ్ణి చూపించలేదని మా ఆవిడ ఎన్నో సార్లు నన్ను దెప్పిపొడిచింది. ఏదోవిధంగా అవకాశం లభించింది. అంతకంటె ఏం కావాలి! కావాలంటె నేనే వచ్చి మళ్లీ ఆవిణ్ణి దిగబెడతాను!'


ఎంతో యిబ్బంది దాటిపోయినట్టు ప్రకాశవంతమయింది ఆనందరావుమొహం... నా భుజంమీద ప్రేమగా చెయ్యివేసి అన్నాడు.


'చిన్నప్పట్నుండానే తెలుసురా ... నువ్వు నాకీ ఉపకారం చెయ్యగలవని...ఏం చెయ్యను! పని...ఊపిరి సలపడంలేదు... ఇంట్లోవాళ్లు నా బాధ అర్థం చేసుకోరు...ఇంతాచేస్తే స్పెషలిస్టు చూసి ఏమీ లేదనెయ్యవచ్చు...ఓసారి చూపించుకుంటె యింక బెంగ ఉండదు...'

'ఇంతకీ యిప్పుడు తలనొప్పి ఉందా, పాపం?'

'ఇప్పుడు లేదు...నిక్షేపంలా ఉంటుంది ఉత్తప్పుడు...ఎప్పుడొస్తుందో వచ్చినప్పుడు మాత్రం మాచెడ్డ బాధ పడిపోతుంది.'

నిజానికి యీ వల నున్నది నెత్తికి రాసుకోడం పనులు సుతరామూ నాకు యిష్టంలేదు. ఇప్పటికే అలసిపోయిఉన్నాను. చీకటిపడేలోగా ఈ శరీరాన్ని యింటికి




కావలెను

నెంకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిమీద జపాన్ ఆర్ట్ చీరెలు, టెరిలిన్ షూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, బ్రైస్ వగైరాలకు ఆర్డరు పొందుటకు సేల్సుమెన్ కావలెను. శాంపిల్సుకు వెంటనే వ్రాయ గోరడమైనది.

ARVIND AGENCIES (5)
Post Box 1408, Delhi-6.




వాయిదాల చెల్లింపు పై ట్రాన్సిస్టర్



రు. 285/— వెలగల వసంత ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. నేడే వ్రాయండి

IMPEX INDIA (WAP)
P. B. 1045, DELHI—6.







# పాపగారి కాపలా

చేరేస్తే పదిమందికి ఉపకారం చేసినంత ఫలం. అయితేనేం, ఆనందరావుగాడి స్నేహం నేనేం మాట్లాడుతున్నానో నాకే తెలియనంత మత్తు కలుగజేసింది. నేను మొహం కడుక్కోడానికి బాత్‌రూంకి వెళ్లినప్పుడు వాళ్ల మాటలు వినిపించాయి.

'మీరు కూడా నాతోరండి అత్తయ్యా!' అంటోంది రాధ కాబోలు.

'బాగుందే...అసలే ఆవిడ మనకి కొత్త. నువ్వు వెళ్లడమే చిత్రమైన విషయం. నేనుకూడా ఎందుకు? అదిగాక యివాళ రాత్రి యిక్కడ నానా హడావిడీను. ఆనందుకేం కావాలో నువ్వు లేక, నేనూ లేక'...

'అయితే పోనీ ఓ పని చేస్తాను.'

'ఏవిటది?'

'ఎంత ఆలస్యమైనా రేపు సాయంకాలానికి నేను యిక్కడ కొచ్చేస్తాను. ఈ మాత్రం దానికి బాబిగాణ్ణి ఈ చలిగాలిలో అటూ యిటూ తిప్పడం ఎందుకూ? మీ దగ్గిర అలవాటేగా, ఉంచేసుకోండి'

'అవునే అమ్మా ఆ మాట బాగుంది' అంటూ ఆనందు అక్కడికొచ్చేడు.

'ఏడసలే అల్లరి వెధవ...కూడా వెడితే రాధ ఊపిరి తిరగనియ్యడు. అసుపత్రులమ్మట తిరిగి యింకేం చూపించుకోగలదు అది?'

'ఏమో అది ఒక్కర్తీ వెళ్లడం ఎంత మాత్రం యిష్టం లేదు నాకు' ఆ మాట విని తెల్లబోయాను నేను.

'అయితే యీ పసికందుని తల్లికి సాయంగా పంపుతానంటావ్!' ఆనందు మాటలకి రాధ నవ్వింది. ముసిల్ది ఊరుకోలేదు.

'ఒరే...రాత్రి కెవరో మినిస్టరు వస్తున్నాడంటున్నావు...బంట్రోతులుంటే మాత్రం...ఇంట్లో ఒక్కరైనీ ఎన్ని చూసుకోవాలో ఏమిటో...ఇవే చూసుకోనా, గుక్కపట్టిన కుర్రాణ్ణి సముదాయించనా? నా వల్ల కాదు బాబూ...నిన్నటికి నిన్న నా మీదకి వీణ్ణి వదిలి మీ యిద్దరూ నాటకానికి ఉడాయించారు. మూడు చెరువుల నీళ్లు తాగించాడు ఆ కాస్సేపటిలో కుర్రగాడిద...ఇంతకీ నెలల వెధవ...వెంటనే రావడం అవుతుందో అవదో...పెద్దవాళ్ల చెప్పడం, ఎందుకు చెబుతున్నారో అని కుర్రాళ్లు వినడం, ఆ కాలం పోయింది. ప్రతి దానికీ భాష్యాంతరాలు బద్దలు కొట్టడం అలవాటయి పోయింది మన కొంపలో...'

ఆ యింట్లో ఆవిడ విక్టోరియా మహారాణి అని మరికాస్సేపటికే రుజువయింది. పది నెలల పాపాయి నెత్తుకొని రాధ వెనుక సీట్లోవచ్చి కూచుంది. బంట్రోతు వచ్చి ఒక బుట్టలసంచీ, ఫ్లాస్కూ అవీ ఉన్న బుట్టా తెచ్చి అమ్మగారి పక్కనే పెట్టాడు.

'వస్తా వా ఆనందు ... వస్తానండీ' అంటూ ఫ్రంటు సీట్లో కూచున్నాను.

'రాధా, ఓమారు ఇలా రా...'

రాధ సీటుదిగి అత్తగారి దగ్గరి కొచ్చింది. కొంచెందూరం తీసికెళ్లి ఏవో గుసగుసలాడింది. ఎంతకీ వదల్దు!

'ఈ ముసలాళ్ళకి మరీ చాదస్తాలు ... ఏం అనుకోకొరే' అన్నాడు ఆనందు.

'అనుకోడానికేం ఉంది!' అని నేను పైకన్నా లోపలెందుకో మహామంటగా ఉంది. రాధ వచ్చి కూచుంది. కారు కదిలింది.

*　　*　　*

నిజంగా తలనొప్పి ఉందో లేదో మా వాణ్ణి తొంగదీసుకోడానికి రాధ యీ ఎత్తు ఎత్తిందో గాని అమ్మాయి ఆరోగ్యంగా అందంగా ఉంది. ఆ విగ్రహాన్ని చూసిన వాళ్లెవరైనా యీమె జీవితంలో ఒకసారైనా జ్వరం చిదిందంటే నమ్మరు. ఎంత దిట్టమయినదైనా కాకపోతే ... అసలే దారంతా గతుకులు, పైగా డొక్కుకారు. ఈ కుదుపుల్లో యింతగా ఒళ్లు తెలియకుండా నిద్రపోగలదా! కారు కదలడమేమిటి మాగన్ను పడటమేమిటి, అటు తల్లీ పిల్లడూ సీట్లోకి జారబడి ఒకటే, ఒకటే నిద్ర! పైగా కొంతదూరం వెళ్లాక కారు కదలనని కూచుంది. పోనీ అప్పుడైనా లేవాలా? ఊహూఁ. మన లోకంలో ఉంటేగా?

కారు ఎక్కడమైతే ఎరుగుదును గాని డ్రైవింగ్ గురించి ఏబీసీడీలు తెలియవు నాకు. పది నిమిషాలై డ్రైవరు ట్రై చేసినా కారు కదల్లేదు, నేను పైకి

తవ్వేసి వదారు చెయ్యడం ప్రారంభించాను.

'ఇంకా ఎంతదూరముందోయ్ మన వూరు?'

ప్రశ్నలో తప్పుని పోల్చుకుని మళ్ళీ అడిగేను.

'ఎంతదూరం ప్రయాణంచేసి ఉంటాం? హామ్ మనం విశేషమంగి?'

'మహా అయితే మూడుమైళ్ళు వచ్చి మేమో!'

'ఏం చురుకు, ఏం చురుకూ!' అని మనసులో మెచ్చుకుని.

'ఏమిటలా తీసిజబ్బు?' అని అడిగేను.

'వయసు వెళ్ళిపోయింది గాబూ?' అంతకన్న జబ్బేమిటి! అన్నట్టు మొహం పెట్టేడు డ్రైవరు జవాబు చెప్పకుండా.

మాకారు కొంత ఎత్తుమీద, ఒక టర్నింగులో. కాస్త పక్కగా అటువైపు చూస్తూ అన్నాడు డ్రైవరు.

'అమ్మయ్య, సమయానికి జ్ఞాపకం వచ్చింది ... ఆ కనిపిస్తోంది మూకారా... ఇక్కడికి మహా అయితే మైలు ఉంటుం దేమో.. ఏదో పల్లెటూరు, పేరు జ్ఞాపకం రావటంలేదు... అక్కడే ఉన్నాడు నాకు తెలిసిన మెకానిక్కొకడు...మంచితెలివైన వాడు...వెనక ఓసారి యిదేకారు ఇక్కడే ఆగిపోతే నిమిషాలమీద స్టార్టుచేయించాడు... అయ్యగారు అయిదు రూపాయలు యిచ్చారు కూడాను. ఇంటిదగ్గర ఉండాలే గాని ఇక్కడున్నట్టు యిహాద్దుకునాహా? ఏం బాబూ వెళ్ళిరానా?'

'ఇంకా అడుగుతావా? పరిగెత్తు.'

డ్రైవరు గబగబా అటువైపు నడిచి పోయాడు.

సిగరెట్టుమీద సిగరెట్టు వెలిగిస్తూ దాపిర వేసే విసుక్కున్నాము.


'మొగాణ్ణి నే నెక్కడ ఉండిపోయినా బాధలేదు. నా ప్రాణానికి యీ విడాంలెర్నీ 'తాదూర సందులేదు మెడకో డోలు' అన్నట్టు.'

యధాలాపంగా కారు వెనకసీటులోకి చూశాను.

నాచేతిలో సిగరెట్టు జారిపోయింది. నా ఒళ్ళు పట్టు తప్పిపోయింది.

నాకు కనిపించిన, నేను కన్ను తిప్పుకోలేని దృశ్యం అది.

ఒక పడుచుపిల్ల ఆహ్వానిస్తోంది!











పండిత్ డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100-జి-ఎన్-రోడ్ మదరాసు-17.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"ఖ్వా ఖ్వా"
హామీతో
3 బ్యాండ్, ఆల్‌వరల్డ్
పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 5/- వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. వేగ వ్రాయండి:
HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7.

ప్రపంచంలోని అద్భుతము !!
ఇంటిలోనే సినిమాచూచే ఆనందం !!




మీరా అభిమాన సినితారలు అద్భుతంగా శృంగార పోజ్లు, కల్పన, యుద్ధ చిత్రములందు నటించడం చూడండి. చూపించి ఆనందించండి 6' × 5' తెరపై ఎలెక్ట్రిసిటీతో లేక టార్చితో, అన్నింత అందు, ప్రదర్శనములందు చిత్రాలు, కార్టూన్లు చూపించి డబ్బు బాగా సంపాదించండి లేక మిత్రులతో, కుటుంబంతో ఇంట్లోనే ఆనందించండి సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ రు 45/- 100 అ॥ ఫిలిం, స్క్రీన్, ఫిలిం లిస్టు ఉచితం. పోస్టేజి ప్యాకింగు రు. 6 50 అదన ఫీజు, 100 అ॥ లు 10 నాలాహం దికోరుతున్నారు! నేడే ఆర్డరు పంపండి.
HOLLYWOOD CINEMA CORP.
Kalyanpura, Delhi 6.

# పాపగారి కాపలా

రాధ పైటకొంగు కాళ్ళదగ్గిర జారాడుతోంది.

ఎగిరి పడుతున్న ఆమె వక్షస్థలం, ఎర్రని ఆ బుగ్గలు, ఎత్తైన ఆ పెదవులు ఆమె నిద్రపోతూ ఉంటేనేం... ఎవాంటే వాళ్ళన్నునా మేల్కొలుపోంది ఇంక ఎందుకు ఆలశ్యంచెయ్యాలో నాకు అర్థం కాలేదు

రాధ నా ప్రాణస్నేహితుడి భార్య అని అక్షణాన నాకు జ్ఞాపకం రాకపోలేదు

'అవును నా ప్రాణస్నేహితుడి భార్య నాకు పరాయిది ఎలా అవుతుంది!'

ఆమె ఒకరియిల్లాలు కదా!

'అవును, నేనూ ఒక యిల్లాలిభర్తనే. పెళ్ళికాని వాళ్ళయితే యింకా ఎందుకైనా సందేహించాలిగాని మాకు సంస్కారం అన్న గుర్తుండగ,

మేం ఏంచేస్తే మాత్రం ఎవరికి తెలుస్తుంది!'

'చెంచాకే...రాత్రి ఎంత నాటకానికి వెడితేమాత్రం అంతన్నిదా!

'తే... లెటజ్ ఎంజాయ్' అనాలని పించింది.

చప్పుడుకాకుండా హేండిల్ తిప్పి వెనక సీటు తలుపుతెరిచాను. ముందు ఒంటిగంట వెధవని ఫ్రంటుసీటులోకి ట్రాన్స్‌ఫరుచేస్తే ఆతరువాత యిదేచ్చగా చిన్నదానిచెక్కిలిమీద చెయ్యి వెయ్యవచ్చునుకదా!

కొట్టుకుంటున్న గుండెలతో వణుకుతున్న చేతులతో కుర్రాణ్ణి ఎత్తుకోబోయాను అంతసేపూ అతి ప్రశాంతంగా నిద్రపోతున్న బాబిగాడు ఏం కొత్త లోచిందో ఏమో కెవ్వని అరచి ఏడుపుకి లంకించుకున్నాడు.

రాధలేచి గబగబా బట్ట సవరించుకుని కంగారుగా నిలబడింది.

'కూచోండి. కూచోండి ... పిల్లాడు ఎందుకోలేచి ఏడిస్తేనూ, ఊరుకోవెడదామని... మీకు నిద్రా భంగం అవుతుందేమో అని...!

ఇంకా ఏవేవో నీళ్ళు నమిలాను.

రాధ కృతజ్ఞతా పూర్వకంగా నాకేసి తలవంచుకుని చేతులు జోచింది. పిల్లవాణ్ణి యిచ్చేసి పైకివచ్చేసి సిగరెట్ అంటించాను.

హఠాత్తుగా మనిషిని, ఆనందాశల్ని గుర్తుకివచ్చి ఒళ్ళు ఠడికిపోయింది.

అదే దినంటికి కారణం. అనవసరంగా పిల్లాణ్ణి అంటుగట్టింది. వాడేగనుయేనానికి లేచి ఏడవకపోతే యీపాటికి హాయిగా... అయినా యిప్పుడు మాత్రం ఏముంది! ఇంతమారం ఊరు గ్రీగరగాడునెళ్ళి తిరిగి రావడానికి ఎంతలేదన్నా యింకో అరగంట పడుతుంది. అరగంట తరవాతిమాటగదా!

ఈలోగా ఏ లారీయినా బస్సయినా యిటువచ్చి హెడ్‌లైట్సుమీద పడితే! ఏంపోయింది! 'ఎవరో నడుచువాళ్ళు ఏకాంతంకోసం వచ్చివుంటారు'అని సిగ్గుపడి వాళ్ళే పోవాలి!

పెళ్ళాం ఇందాకటికన్న ఎక్కువైంది.

రెండోసారి వెనక సీట్లోకి చూశాను.

నా చేతిలో సిగరెట్టు జారిపోయింది.

సిగ్గుతో నా గుండె ఆగిపోయింది.

ఒక తల్లి ఒక పిల్లాడికి పాలిస్తోంది!

ఆ పరిస్థితిలోకూడా యింకా ఆమె కళ్ళు మూతపడే ఉన్నాయి.

బట్టలు యిదివరకుకంటె చిందరవందరగా ఉన్నాయి.

శరీరభాగాలు యిదివరకుకంటె బహిర్గతమై ఉన్నాయి అయితేనేం, నా కళ్ళు బరువుగా వాలిపోయాయి

తప్పుచేసిన భావం నిలువెల్లా నన్ను దహించివేయసాగింది.

'రాధా, చల్లగాలిలో అలా తిరుగుదాం వస్తావా!' అని అడగాలనుకున్న నేనే 'రాధమ్మా, తలుపెప్పిగాని రాలేదుగద!' అని పలకరిద్దామనిపించింది.

నా ఉద్దేశంనుంచి, ఆశ్చర్యంనుంచి, పశ్చాత్తాపంనుంచి నేను తేరుకోకముందే దూరంగా డ్రైవరూ యింకో అతనూ లాంతరుతో పరిగెత్తుకురావడం కనిపించింది.